

కొనుగోలుదారుకు కారు తాళం చెవిని అందజేస్తున్న నమస్తే తెలంగాణ సిబ్బంది

నమస్తే తెలంగాణ
నిజామాబాద్
5 | నిజామాబాద్, సోమవారం 12 ఫిబ్రవరి 2024 | NIZAMABAD



కొనుగోలుదారుకు తాళం చెవిని అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

## నమస్తే తెలంగాణ ఆటోషో అదుర్స్..



నమస్తే తెలంగాణ ఆటోషో చాలా బాగున్నది. ఎప్పుడు చేసినా హైలెట్‌గా నిలుస్తున్నది. ఇతర షోలతో పోలిస్తే చాలా బాగున్నది. అన్నిరకాల కంపెనీలు ఒకే వేదిక వద్దకు తీసుకురావడం సంతోషకరం. నమస్తే తెలంగాణ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.

**-కిరణ్‌కుమార్, ఏసీపీ**

## ఆటోషో సూపర్



నిజామాబాద్‌కి అన్ని కంపెనీలు రావడం చాలా బాగున్నది. విశాలమైన మైదానంలో సుందరంగా ఏర్పాటుచేశారు. కస్టమర్లకు కనువిందు చేసేలా ఉన్నాయి. గ్రీన్ హోండా షోరూంలో ఒక కారు బుకింగ్ అయ్యింది. ప్రారంభ ధర రూ.8.25లక్షల నుంచి రూ.25లక్షల వరకు కార్లు ఉన్నాయి.

**- రవిదాస్, సేల్స్ మేనేజర్, గ్రీన్ హోండా**

## ఆటోషో చాలా బాగున్నది..



నమస్తే తెలంగాణ ఆటోషో కోసం చేసిన ఏర్పాట్లు బాగున్నాయి. అన్ని రకాల కంపెనీలను ఒకే వేదికపైకి తెచ్చి కస్టమర్లు వారికి ఇష్టమైన వాహనాలు కొనుగోలు చేసేలా ప్రయత్నించడం అభినందనీయం. హైదరాబాద్‌లో ఉండే మా ఎమ్‌జీ షోరూం కార్లని నిజామాబాద్ ప్రజలకు తెలిసేలా పబ్లిసిటీ చేశారు.

**- రియాజుద్దీన్, సేల్స్‌మేనేజర్, ఎమ్‌జీ**

## రెస్పాన్స్ బాగా వచ్చింది..



నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో 2021లో నిర్వహించిన ఆటో షో కార్యక్రమానికి కస్టమర్‌గా వచ్చాను. ప్రస్తుతం ప్రైడ్ జీప్ అసిస్టెంట్ సేల్స్‌మేనేజర్‌గా మా కార్లు ప్రదర్శనకు తీసుకువచ్చాం. చాలా సంతోషంగా ఉన్నది. ఈ సారి పబ్లిసిటీ చాలా బాగా చేశారు. రెస్పాన్స్ బాగున్నది.

**- నాగరాజు, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్, జీప్**

## చాలా అద్భుతంగా ఉన్నది..



నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ నిర్వహించిన ఆటోషోలో అన్ని విధాలా సహాయసహకారాలు అందించారు. ముఖ్యంగా ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. మా షోరూం కార్ల ప్రారంభ ధర రూ. 6.16లక్షల నుంచి రూ.9.7లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి.

**- మహ్మద్ అర్షద్, టీం లీడర్, ప్రైడ్ సిట్రిన్**

## బైక్‌లకు భలే గిరాకీ



ఆటోషో ఏర్పాటుతో బైక్‌లకి భలే గిరాకీ వచ్చింది. చాలా మంది సందర్శకులు వచ్చారు. ఇలాంటి ప్రదర్శన చాలా బాగున్నది. 8 మోడల్స్ సరసమైన ధరలో లభిస్తున్నాయి. ఈసారి ఆటో షోలో మల్టీ పర్పస్ కార్లు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**- రాజ్‌కుమార్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, హీరో మోటర్స్**

## మొదటి రోజే బుకింగ్స్ చేశాం..



ప్రతి సంవత్సరం మాదిరిగానే నమస్తే తెలంగాణ నిర్వహించిన ఆటోషోతో చాలా మంచి స్పందన వచ్చింది. ప్రచారం బాగా చేస్తున్నారు. మొదటి రోజే బైక్ బుకింగ్స్ చేశాం. రూ. 75వేల ఎక్స్‌ఎల్ నుంచి రూ.3 లక్షల వరకు ధర పలికే బైక్‌లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 10మాడల్స్ ఉన్నాయి.

**- నానిబాబు, టీం లీడర్, లక్ష్మి టీవీఎస్**

కారు వద్ద సెల్ఫీ తీసుకుంటున్న ఓ కుటుంబం



# ఆటో షో సక్సెస్




స్కూటీని టెస్ట్ డ్రైవ్ చేస్తున్న యువతి

**ముగిసిన నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే వాహన ప్రదర్శన**

**చివరి రోజు తరలివచ్చిన వాహనప్రియులు**

బైక్‌ను పరిశీలిస్తున్న యువకులు



ఖలీల్‌వాడి/ కంఠేశ్వర్, ఫిబ్రవరి 11: నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో షో విజయవంతమయ్యింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో రెండు రోజులపాటు నిర్వహించిన వాహనాల ప్రదర్శన ఆదివారం ముగిసింది. ఆదివారం సెలవు రోజు కావడంతో సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొందరు నచ్చిన వాహనాలను నడిపి ఆనందించారు. యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని స్టాళ్లను సందర్శించారు. నిజామాబాద్‌తోపాటు హైదరాబాద్‌కు చెందిన వివిధ కంపెనీల వాహనాలు జిల్లావాసులను ఆకట్టుకున్నాయి. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల నుంచి వచ్చిన వాహనప్రియులు మార్కెట్‌లోకి కొత్తగా వచ్చిన వాహనాల వివరాలను తెలుసుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు సందర్శకులతో స్టాళ్లు కిటకిటలాడాయి.

**ఏఐ, ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి..**

ఆటో షోలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఇంటర్నెట్‌తో కూడిన వాహనాలు అందరినీ ఆకర్షించాయి. బెంజ్, ఆడి, వోల్వో, ఎంజీ కంపెనీలకు చెందిన హైఎండ్ మోడల్స్ గురించి తెలుసుకున్నారు. కియా, నెక్సా, విటారా, మహింద్రా తదితర కంపెనీలకు చెందిన కార్లను ఆసక్తిగా తిలకించారు. కాలుష్యరహిత వాహనాలైన ఎలక్ట్రిక్ బైక్‌లు, కార్లను ప్రజలు సందర్శించారు. హోండా, హీరో, చెతక్, టీవీఎస్ తదితర కంపెనీలకు చెందిన వాహనాలను బుకింగ్ చేశారు. మొత్తం 36 వాహనాలను నిర్వాహకులు విక్రయించారు. ఈ సందర్భంగా కొంతమంది కొనుగోలుదారులకు ఆటోషో ప్రాంగణంలోనే వాహనాలను అందజేయడం విశేషం. వాహనాల కొనుగోలుకు ముందుకు వచ్చే వారి కోసం రుణ సౌకర్యం కల్పించేందుకు బ్యాంక్ స్టాల్‌ను సైతం ఏర్పాటు చేశారు.

**బహుమతుల ప్రదానం..**

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే నిర్వహించిన ఆటో షోతో ఆటోమొబైల్ రంగానికి ఊతమిచ్చినట్లుగా మారింది. ప్రజల్లో కొత్త వాహనాలపై ఆసక్తి పెంచింది. ఆటోషో విజయవంతం కావడంపై స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తంచేశారు. ముగింపు సందర్భంగా లక్కీ విజిటర్ బహుమతిని ఓంకార్, మాజిత్‌ఖాన్ అందుకున్నారు. లక్కీ కొనుగోలుదారుగా ఎంపికైన క్రాంతికు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ హిబ్రం బహుమతులను అందజేశారు. అనంతరం స్టాళ్ల నిర్వాహకులకు నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో మెమెంటో అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో నమస్తే తెలంగాణ బ్రాంచ్ మేనేజర్ గడ్డి ధర్మరాజు, బ్యూరో ఇన్‌చార్జి జూపల్లి రమేశ్, ఏడీవీటీ మేనేజర్ కడార్ల శ్రీకాంత్, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



ఆటో షోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్ల వద్ద సందర్శకుల సందడి

## చాలా బాగున్నది..



గతంలో ఆటోషోలను ఇంత అద్భుతంగా పెట్టలేకపోయారు. మల్టీ బ్రాండ్ కార్లు రావడం సంతోషకరం. ఇప్పటి వరకు చాలా మంది మా కంపెనీ కార్లను టెస్ట్ డ్రైవ్ చేశారు. మా వద్ద రూ.8.7లక్షల నుంచి రూ. 25.79 లక్షల వరకు ధర ఉన్న వాహనాలు ఉన్నాయి.

**- మహ్మద్ పాషా, టీం లీడర్, మహింద్రా షోరూం**

## అన్ని కంపెనీలు ఒకే వేదికపై..



అన్ని కంపెనీలకు చెందిన వాహనాలు ఒకే వేదిక వద్ద ఉండడంతో ప్రజలు కొనుగోలు చేయడానికి సులభం అవుతుంది. చాలా విశాలంగా ఆటోషో ఏర్పాటు చేయడంతో చాలా మంది వచ్చారు. ఇప్పటి వరకు 25మంది వాహనాల గురించి తెలుసుకున్నారు. ఓ కారును బుక్ చేశారు.

**- సంపత్, టీం లీడర్, వరుణ్ మోటర్స్**

## అద్భుతమైన ప్రదర్శన



ఆటోషో అద్భుతమైన ప్రదర్శన. చాలా బాగున్నది. మొదటి రోజే ఒక బైక్ డెలివరీ చేశాం. 16 ఎంక్వైరీస్ జరిగాయి. 8మాడల్స్‌లో రూ. 85వేల నుంచి రూ. 1.85లక్ష వరకు ధర పలుకుతున్నాయి.

**- రాజ్‌కుమార్, టీం లీడర్, హోండా బైక్**

## చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది..



చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. 100మంది వరకు షోరూంకి వెళ్లి ఎంక్వైరీస్ చేసుకున్నారు. అద్భుతమైన ప్రదర్శనతో మంచి ఆదరణ వచ్చింది. నమస్తే తెలంగాణకు ప్రత్యేక కృతజ్ఞతలు.

**- నితిన్, టీం లీడర్, చేతక్**

## పబ్లిసిటీ బాగున్నది..



నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటోషోకి పబ్లిసిటీ బాగా చేశారు. అందుకే మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి కార్యక్రమాలు ముందుముందు మరిన్ని నిర్వహించాలి. మా కంపెనీలో మధ్యతరగతితో పాటు హైరేంజ్ కార్లు అందుబాటులో ఉన్నాయి.

**- శ్రావణ్‌కుమార్, టీం లీడర్, టాటామోటర్స్**

## మంచి పరిణామం ..



చాలా అద్భుతంగా ఉన్నది. మంచి రెస్పాన్స్ ఉన్నది. ఆటోషోతో అన్నిరకాల కార్లు, బైక్‌లు వాటి ధరలు తెలిసేలా చేశారు. మల్టీ బ్రాండెడ్ కార్లు రావడం సంతోషకరం. మా కార్ల కోసం 30మంది వివరాలని తెలుసుకొని వెళ్లారు. కార్ల ప్రారంభ ధర రూ.6.06లక్షలు నుంచి రూ.21.28 లక్షల వరకు ఉన్నాయి.

**- భగత్‌గౌడ్, ప్రకాశ్ హుందాయ్**

## బ్యాంకు స్టాల్‌కు విశేష స్పందన..



ఆటో షో చాలా అద్భుతంగా ఉన్నది. ఈసారి ఒకటే బ్యాంక్ స్టాల్ ఏర్పాటు చేయడంతో చాలా మంది మా స్టాల్‌ను సందర్శించారు. రుణాల వివరాలు తెలుసుకున్నారు. ఎక్కువగా ఎలక్ట్రికల్ వాహనాల కోసం వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**- ఆదిత్య, అసిస్టెంట్ మేనేజర్, యూనియన్ బ్యాంక్**

# రోగులకు భద్రత కరువు!

- ప్రభుత్వ దవాఖానల్లో లోపించిన పర్యవేక్షణ
- కామారెడ్డి జిల్లా దవాఖానలో ఎలుకల సంచారం
- ఐసీయూలో రోగిని ఎలుక కరిచిన ఘటనతో కలకలం
- విచారించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్
- ముగ్గురు వైద్య సిబ్బంది సస్పెన్షన్.. సూపరింటెండెంట్ సరెండర్

*కామారెడ్డి ప్రభుత్వ జిల్లా దవాఖానలో ఓ రోగిని ఎలుక కరిచి గాయపర్చిన ఘటన కలకలం సృష్టించింది. దీనిపై ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశించింది. నిర్లక్ష్యం వహించిన ముగ్గురు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయగా.. సూపరింటెండెంట్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. దవాఖానలోని ఐసీయూ విభాగంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో రోగులు ఆందోళన చెందుతున్నారు.*

*నిజామాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*







చేతివేళ్లు, కాలుని గాయపర్చిన ఎలుక

కామారెడ్డికి చెందిన ముజీబుద్దీన్ మెదడుకు సంబంధించిన సమస్యతో దవాఖానలో చికిత్స పొందుతుండగా శనివారం రాత్రి ఆయన చేతి వేళ్లు, కాళ్లను ఎలుక కొరకడంతో గాయాలయ్యాయి. ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించగా ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్‌ను అజయ్‌కుమార్‌ను విచారణకు ఆదేశించగా.. ఆయన కామారెడ్డి దవాఖానను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ చేపట్టిన విచారణలో వైద్యాధికారుల నిర్లక్ష్యం బయటపడింది.

**గత ప్రభుత్వ హయాంలో రోగులకు భద్రత**

గత కేసీఆర్ ప్రభుత్వం సర్కారు దవాఖానల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పించింది. రోగులకు కార్పొరేట్ వైద్యం అందించడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. దీంతో ప్రభుత్వ దవాఖానలపై ప్రతి ఒక్కరికీ భరోసా ఏర్పడింది. ప్రతి పీహెచ్‌సీలోనూ అన్ని రకాల వ్యాధులకు మందులతోపాటు సరిపడా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచింది. ప్రతి గ్రామంలో అత్యవసర పరిస్థితుల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందించి ప్రజల మన్ననలు పొందింది. ఉమ్మడి జిల్లాలో దవాఖానలకు సొంత భవనాలు నిర్మించి, కోట్ల రూపాయలతో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేసింది. దవాఖానలకు వచ్చే ప్రతి రోగిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నది.

**ముగ్గురు వైద్యసిబ్బంది సస్పెన్షన్, సూపరింటెండెంట్ సరెండర్**

కామారెడ్డి జిల్లా దవాఖానలో రోగిని ఎలుక కరిచిన ఘటనలో ముగ్గురిని సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వైద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి ఏరియా దవాఖాన సూపరింటెండెంట్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఈ ఘటనపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ప్రభుత్వానికి నివేదిక పంపించగా.. వైద్యారోగ్య అధికారులు ఆరా తీశారు. విచారణలో వైద్యుల తీవ్ర నిర్లక్ష్యం కనబడడంతో ఐసీయూలో ఉన్న వైద్యురాలు డాక్టర్ కావ్య, ఇన్‌చార్జి జనరల్ మెడిసిన్ వైద్యుడు సంపత్ కుమార్, స్టాఫ్ నర్స్ మంజులపై అధికారులు వేటు వేశారు. ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు.

## ముగిసిన గురుకుల ప్రవేశపరీక్ష



ఓ కేంద్రంలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 11 : తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమం గురుకులాలు, టీఎస్‌ఆర్‌ఎస్ పాఠశాలల్లో (2024-25 ) 5వ తరగతిలో ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించినట్లు రీజినల్ కో-ఆర్డినేటర్ అలివేలు తెలిపారు. నిజామాబాద్ రీజియన్‌లో 44 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో 17, కామారెడ్డిలో 11, నిర్మల్‌లో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షకు నిజామాబాద్ జిల్లాలో మొత్తం 5881 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 5559 మంది పరీక్షకు హాజరయ్యారు. కామారెడ్డి జిల్లాలో 4160 మంది విద్యార్థులకు 3895 మంది, నిర్మల్ జిల్లాలో 5650 మందికి 5385 విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. రీజియన్ పరిధిలో హాజరు శాతం 94.57శాతం నమోదైనట్లు తెలిపారు.